## 39

# నీ శత్రువుని ఎరుగు

## (12:1-7, 9, 10)

11వ అధ్యాయం ముగింపు వచనాల్లో, ఏడవ బూర ఊదబడినట్టు విన్నాం, తీర్పు తీర్చబడు సమయం వచ్చింది. తరువాత ఏడు ఉగ్రత పాత్రలు పరిచయం చేయబడు తుందని మనం తలంచవచ్చు. కాని ఆ వరుస క్రమం 15, 16 అధ్యాయాలవరకు త్రోసిపెట్టబడ్డాయి. దానికి బదులుగా 12నుండి 14 అధ్యయాలవరకు దేవుని యొక్కయు, క్రీస్తు యొక్కయు శత్రువులు పరిచయం చేయబడ్డారు. 12వ అధ్యాయంలో హింసకు వెనుకనున్నవానిని: అపవాదిని కులుసుకుంటాం. 13వ అధ్యాయంలో అపవాది యొక్క యిద్దరు సహకారులు రంగ ప్రవేశం చేస్తారు: వారు క్రూరమృగము, అబద్ధ ప్రవక్త అనేవారు. 14వ అధ్యాయంలో చెరుపునట్టి మహా బబులోను ప్రస్తావించబడింది.

ఈ పాఠంలో, 12వ అధ్యాయం చదువ నారంభిస్తాం. ఈ అధ్యాయం కీలక మయ్యింది. ప్రకటన యొక్క రెండవ ప్రధాన విభాగం ప్రారంభింపబడినట్టు పండితులు సాధారణంగా అంగీకరిస్తారు. గ్రంథంలోని మొదటి విభాగం రోముకు, సంఘానికి మధ్య జరుగుతున్న సంఘర్షణతో ప్రాథమిక సంబంధం కలిగియుంది. దృశ్యంలోని రెండవ భాగంలో వెనుక జరుగుతున్న యుద్ధం ఫోకస్ చేయబడింది: క్రీస్తుకు సాతానుకు మధ్య జరుగుతున్న యుద్ధం, మేలు కీడులకు మధ్యగల సంఘర్షణ.

ఈ అధ్యాయం యొక్క ప్రాథమిక ఉద్దేశం దేవుని ప్రధాన శత్రువైన అపవాదిని పరిచయం చేయడం. క్రైస్తవులు అనుభవించే శ్రమలకు బాధ్యుడు అపవాదియని ఈ భాగం బయలుపరచుతుంది – సాతాను క్రైస్తవులను ఎందుకు తృణీకరిస్తున్నాడో యిది వివరిస్తుంది. ఆది క్రైస్తవులు అడిగే ఈలాటి ప్రశ్నలకు యిది జవాబిస్తుంది: “మేము ఎందుకు యిలా ట్రీట్ చేయబడుతున్నాం?”; “దీనికి పాత్రమవ్వడానికి మేము చేసింది ఏమి?”; “రోము మమ్మును ఎందుకు యింతగా ద్వేషిస్తుంది?” అది రోము వారిని ద్వేషించడం కాదు, అపవాదియే వారిని ద్వేషిస్తున్నాడు. సాతాను చేతిలో రోము కేవలం ఒక సాధనం మాత్రమే.

నేడు, క్రైస్తవులుగా, అన్యాయము అవమానములనేవాటితో మనం పెనుగులాడుతూ, సతమతమౌతూ ఉంటాం. మొదటి శతాబ్దంలోని దేవుని ప్రజలకు ఈ ఉపదేశం ఎంత సముచితంగా ఉండిందో మనకును అది అంత సముచితంగానే ఉంటుంది.

12వ అధ్యాయపు సందర్భం ప్రాముఖ్యమయ్యింది. ఈ లేఖన భాగంమీద మనకు మూడు పాఠాలుంటాయి. మన మొదటి పాఠం, మొదటి 6 వచనాల మీద కేంద్రీకరించ

బడినదై, సాతానుకు పరిచయంగా పనిచేస్తుంది. శరీర సంబంధమైన యుద్ధాలమీద ఉన్న పుస్తకాలలో – శత్రువుని జయించాలంటే మొదటిగా శత్రువును ఎరిగి యుండాలని చెప్పబడుతుంది. నీవు, నేను దిగియున్న పోరాటానికి సంబంధించి, ఈ సూత్రం ఏ మాత్రం తక్కువయ్యింది కాదు (ఎఫెసీయులకు 6:11–18).

## బహు బలీయమైన శత్రువు (12:1-4)

**శత్రువు యొక్క గురి: స్త్రీ (1, 2 వచనాలు)**

ఆ లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది, “అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను” (1ఎ వ.). “సూచన” అనేది అపొస్తలుడైన యోహానుకు ప్రియమైన పదమైయుంది; తన సువార్త రచనలో తరచుగాను, ప్రకటనలో ఏడు మార్లు అది కన్పిస్తుంది.[1] “సూచన” అని తర్జుమా చేయబడిన పదం “బహు ఆశ్చర్యం కలిగించేదానిని, బహు ప్రత్యేకమైనదానిని, బహుగా గుర్తింపబడినదానిని” సూచిస్తుంది. “అసాధారణమైన సంభవం, ప్రకృతి యొక్క సహజమైన విధానాన్ని అధిగమించినదైయుంది.”[2] “గొప్ప అద్భుతమైన సూచన” అని NIV అంది.

ఈ సూచన “పరలోకములో” కన్పించింది. ఈ సందర్భంలో, “పరలోకము” అనే పదం ప్రత్యేకంగా దేవుని నివాస స్థలాన్ని సూచించింది కాదు. “ఆకాశ నక్షత్రములున్న” స్థలాన్ని సూచిస్తుంది (4 వ.) – అంటే, ఆకాశం. W. B. West యిలా రాశాడు, “యోహాను పరలోకమందు గొప్ప సూచన చూచాడంటే, తన పైనున్న ఆకాశము, మనకందరికి పైనున్న ఆకాశంలో.”[3] నక్షత్రాలుండే ఆకాశమనే మహా గొప్ప తెరపైన దృశ్యాలు ప్రదర్శింపబడినట్టు అపొస్తలుడు చూచాడు.[4]

యోహాను చూచిన “గొప్ప సూచన” యిది: “అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును శిరస్సుమీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను” (1బి వ.). సూర్య చంద్ర నక్షత్రములు అనేవాటి సింబాలిక్ ప్రాధాన్యతకు సంబంధించి బహు వింతైన ఊహలు ఊహించడం జరిగింది;[5] కాని, సాధారణంగా, మొత్తంమీద ఉన్న యింప్రెషన్ ప్రాముఖ్యమయ్యింది.[6] ఆకాశపు తెరమీద కనిపించినట్టు ఆ స్త్రీని ఊహించు: బహు ప్రకాశమానమైన సూర్య కిరణములవలన నేయబడిన వస్త్రం అందులో ప్రతి దారము మెరచునదైయుంది. ఆమె కిరీటము పండ్రెండు ఆకాశపు రత్నములచే పొదుగబడినదై కంపించునట్టి తెలుపును ఎరుపు అగ్నిని పోలినదైయుంది. ఆమె పాదములు చంద్రునిమీద నాటబడ్డాయి.[7] ఆమె మెరచునదై, మహిమాయుక్తమైనదై, గంభీరమైనదై ఉంది![8]

అయినప్పటికి, ఆమె చక్కగా రక్షణ లేనిదిగా కన్పిస్తుంది. స్త్రీ ఎంత రక్షణ లేనిదైయుంటుందో ఆమె అలాగే ఉంది – ఎందుకంటే “ఆమె గర్భిణియై ప్రసవవేదన పడుచు ఆ నొప్పులకు కేకలువేయుచుండెను” (2 వ.). ఎప్పుడైన బిడ్డను కన్న తల్లి (ఆవేదన కరమైన ఆ సమయంలో తన భార్యపట్ల నిలిచిన ప్రతి మగవాడు) ఈ

ఉదాహరణను గుర్తించగలరు. బిడ్డను కంటున్న సమయంలో మరి యింకా దేనిని ఆలోచించలేదు లేక శక్తి ఉండదు. కనే సమయంలో ఆమెమీద ఎవరైనా పడితే, ఆమె నిస్సహాయురాలుగాను, తన్ను కాపాడుకోలేనిదిగాను ఉంటుంది.

ఆ స్త్రీ ముందు మెదులుతున్న అపాయమునొద్దకు మనం వెళ్లకముందు (3 వ.), "ఈ సూర్యుని ధరించుకొని, చంద్రుని కాళ్లక్రింద, పండ్రెండు నక్షత్రముల కిరీటమును" మనం గుర్తించవలసియుంది.[9] తాను లేక అది ఎవరికి ప్రాతినిధ్యం యిస్తుందో మనం తెలిసికోవలసి ఉంటుంది.[10] తన బిడ్డ క్రీస్తు అనే వాస్తవం 12:5లో గుర్తింపబడింది, "సంఘ మధ్య కాలంలో యేసు తల్లియైన మరియగా గుర్తించడం జరిగింది, ఈ వ్యాఖ్యానం కథోలిక్ పారంపర్యంలో నేటికిని ఉంది."[11] 1, 2 వచనాలను మనం తీసికొంటే, ఆలాటి వ్యాఖ్యానంతో ఏకీభవించి మొగ్గు చూపవచ్చు, కాని సందర్భంలో స్త్రీ అనేది ఒక ప్రత్యేకమైన వ్యక్తియనేదాన్ని తొలిగిస్తుంది. "అది స్పష్టంగా మానవాతీత చిత్రమైయుండగా, ఏ ఒక్క మానవ వ్యక్తితో ఆమె గుర్తింపబడడం అపూర్వమైయుంటుంది" అని William Barclay అన్నాడు. తరువాత, ఆమె క్రైస్తవులందరికి తల్లిగా చిత్రించబడింది (12:17), ఆలాటి ప్రాతినిధ్యం మరియకు తగియుండడం అపూర్వమైయుంటుంది.

ఆ స్త్రీ ఒక వ్యక్తి కానందున, అనేకులు ఆమెపై "నమ్మకమైన ఇశ్రాయేలు" అనే కాగితం అంటించారు, భౌతికమైన ఇశ్రాయేలులో నమ్మకస్థులని సూచించారు. ఇశ్రాయేలీ దేశాన్ని లోకంలోనుండి ప్రత్యేకపరచుకున్న దేవుని ఉద్దేశం మెస్సీయను లోకంలోనికి తెచ్చుటయే (మీకా 5:2). ఇశ్రాయేలు దేవుని పెండ్లి కుమార్తెగా పిలువబడింది. మరియు తరచుగా గర్భవతియైన స్త్రీతో అది పోల్చబడింది (యెషయా 9:6; మీకా 4:9, 10 చూడు). యాకోబు/ఇశ్రాయేలు కుటుంబాన్ని గూర్చి యోసేపు యొక్క కలను ఆమె పర సంబంధమైన దుస్తులు గుర్తుచేస్తున్నాయి (ఆదికాండము 37:9–11). 12 నక్షత్రాలు పన్నిద్దరు గోత్ర కర్తలను సూచింపవచ్చు.

యేసు జననానికి ముందు ఆలాటి వ్యాఖ్యానం పని చేస్తుంది, కాని ఆయన "దేవుని యొద్దకు కొనిపోబడ్డాడనగానే" (12:5) అది నిలువకుండపోతుంది. క్రీస్తు ఆరోహణం తరువాత, ఆ ఘటసర్పము స్త్రీని హింసించింది (12:13); మరియు చరిత్ర యొక్క వాస్తవమేమంటే, క్రీస్తు ఆరోహణము తరువాత శరీర సంబంధమైన ఇశ్రాయేలు హింసపెట్టబడలేదు గాని హింసపెట్టింది (2:9; 3:9). పైగా, ఆ శిశువు "కొనిపోబడిన" తరువాత, ఆ స్త్రీ దేవునిచే కాపాడబడింది (12:6, 14–16), అయితే శరీర సంబంధమైన ఇశ్రాయేలుకు ఏ విధమైన ప్రత్యేక దృష్టిని దేవుడు కనుపరచడని క్రొత్త నిబంధన ఉపదేశిస్తుంది (రోమా 2:28, 29; 10:12; గలతీయులకు 3:26–29).

5వ వచనం తరువాత, ఆ స్త్రీ సంఘమైయున్నట్టు విదితమైయుంది. ప్రకటన అంతటిలో, హింసింపబడుతున్నది సంఘమే, సంఘాన్ని దేవుడు కాపాడుకొంటూ వస్తున్నాడు. ఈ విధంగా, "ప్రకటన మీద అతి ప్రాచీనమైన వ్యాఖ్యానకర్తలు ఆ స్త్రీని సంఘంగా గుర్తించారు."[12] ఈలాటి గుర్తింపు మొదటి అయిదు వచనాలతో సంఘర్షణ పడినట్టు కన్పించినా, అంటే అక్కడ ఆ స్త్రీ యేసునకు జననమిచ్చినట్టుంది గనుక – సంఘము యేసునకు జననమియ్యలేదు గదా; పైగా యేసే సంఘానికి జననమిచ్చారు

(మత్తయి 16:18, 19).

ఈ గ్రంథానికి సహజ సిద్ధమైనట్టే, ఈ స్త్రీ తన ప్రత్యక్షతలను మార్పు చేస్తున్నట్టుంది: మొదట ఒకదానికి ప్రాతినిధ్యమివ్వడం తరువాత యింకొక దానికి యివ్వడంలాటి కార్యాలు జరిగాయి. ఈ యిబ్బందిని తొలిగించే అతి సాధారణమైన మార్గం పాత నిబంధనలోని శరీర సంబంధమైన ఇశ్రాయేలీయులకును, క్రొత్త నిబంధనలోని ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలీయులకును మధ్యగల సంబంధాన్ని గుర్తు చేయడమే కావచ్చు. ఇశ్రాయేలు కొరకైన దేవుని అసలైన సంకల్పాన్ని సంఘం నెరవేర్చినట్టు గత పాఠంలో మనం గుర్తించాం.[13] ఇశ్రాయేలుకు పాత నిబంధన సూచించిన పదాలు యిప్పుడు సంఘానికి వర్తిస్తాయి: "సంఘము దేవుని స్వకీయ సంపాద్యము" (ఎఫెసీయులకు 1:14) మరియు దేవుని "పరిశుద్ధ జనము" (1 పేతురు 2:9). నేడు అబ్రాహాము "విశ్వాసులకందరికి తండ్రి" (రోమా 4:11); సంఘము "దేవుని ఇశ్రాయేలు" అని పిలువబడింది (గలతీయులకు 6:16); మరియు "శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క **ఆత్మ**వలన ఆరాధించుచు, క్రీస్తుయేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము" (ఫిలిప్పీయులకు 3:3). గనుక "ఇశ్రాయేలు" అనే సాధారణ పదంగా ఆ స్త్రీని మనం క్షేమంగా గుర్తించవచ్చు – యేసు జననమునకు ముందు ఆమె *శరీర సంబంధమైన ఇశ్రాయేలు*, ఆయన ఆరోహణం తరువాత ఆమె *ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలు*, సంఘం.

"ఆది క్రైస్తవులకు పాత ఇశ్రాయేలుకు, సంఘమను నూతన ఇశ్రాయేలుకు మధ్య కొనసాగింపు ఉందని"[14] Leon Morris అన్నాడు. "ఆ స్త్రీ రెండు నిబంధనలలో ఉన్న దేవుని ప్రజలు" అయ్యున్నట్టు Edward Myers గుర్తించాడు.[15] "దేవుని ప్రజలలోని ఆదర్శ సమాజం, మొదట యూదుల రూపంలోను, … తరువాత క్రైస్తవ రూపంలోను" అని Bruce Metzger పిలిచాడు.[16]

ఆ స్త్రీ ఎవరికి ప్రాతినిధ్యమిస్తుందో దాని సూచించడానికి యిది నమ్మదగిన వివరణయై ఉంది. అయితే, సరిగ్గా ఎవరిని సూచిస్తుందనేది అంత ప్రాముఖ్యమయ్యిందేమీ కాదు. ఇంతకు ప్రాముఖ్యమైనదేమంటే తనకు, ఘటసర్పానికి మధ్యగల తారతమ్యం. స్త్రీ ఎంత అందంగా ఉంటుందో అది అంతటి వికారమైనదిగా ఉండి,[17] అందమైనా, ఇబ్బందికి గురియయ్యే స్త్రీ మహా ఘటసర్పం ఎదుట నిలిచింది.

### శత్రువు యొక్క లక్షణాలు: ఘటసర్పము (3, 4 వచనాలు)

> అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహాఘట సర్పము; దానికి ఏడు తలలును పది కొమ్ములును ఉండెను; దాని తలలమీద ఏడు కిరీటములుండెను. దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము[18] నీడ్చి వాటిని భూమిమీద పడవేసెను (3, 4ఎ వచనాలు).

ఈ వికారమైన జీవిని చిత్రింప నీవు ప్రయత్నిస్తుండగా, మొదటిగా చిన్న పిల్లల కథల పుస్తకాల్లో ఘటసర్పాలను గూర్చిన భావాలను తొలగించుకొనవలసి ఉంటుంది.

కాళ్లుగలిగి ఏడు తలలుగల అపారమైన పామును ఊహించవలసియుంది.[19]

స్త్రీ యొక్క గుర్తింపును గూర్చి మనం ఎడ్యుకేటెడ్ గెస్ చేయవలసి వస్తుంది గాని ఘట సర్పం విషయంలో ఊహించడం అనవసరం. "కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘటసర్పము" అని 12:9 దాన్ని గుర్తిస్తుంది (20:2 చూడు).

ఘటసర్పము యొక్క వర్ణనలోని వివరాలలో దాగియున్న భావాలను కనుగొనడానికి వ్యాఖ్యానకర్తలు ప్రయత్నించారు,[20] భయంకరమైన మన శత్రువు యొక్క రూప చిత్రములోని ప్రతి వివరణ ప్రాథమికంగా పూర్తి రూపం మీద ప్రభావాన్ని కనుపరచుతుంది.[21]

వాడు ఒక ఘటసర్పము: "అపొకలిప్టిక్ సాహిత్యంలో – బైబిలు సంబంధమైనా, బైబిలు సంబంధం కాకపోయినా, ఘటసర్పమనేది దుష్టత్వాన్ని సూచించడానికి బహు సహజమైన చిత్రమైయుంది.[22] దుష్టత్వానికి, అశుభమునకు, నాశనకరమైనదానికిని, దేవుని వ్యతిరేకించడానికిని గురుతుగా వాడు నిలుస్తాడు."[23]

వాడు ఎఱ్ఱని ఘటసర్పము: వాని రక్తపు ఎరుపు రంగు వాని హత్య చేయు చర్యలను (6:4) తన పాపపు స్వభావమును సూచిస్తాయి (యెషయా 1:18).

వాడు ఏడు తలల[24] ఘట సర్పము: తన మహా గొప్ప కుయుక్తిని మోసాన్ని వాని ఏడు తలలు సూచింపవచ్చు (2 కొరింథీయులకు 11:3).[25] వాని అనేకమైన తలలు నాశనం చేయడానికి కష్టమైనవాడైనట్టు సూచింపవచ్చు.[26]

వాడు పది కొమ్ముల[27] ఘట సర్పము: కొమ్ములు బలమునకు సూచనయైయున్నాయి. పది కొమ్ములు వాని గొప్ప శక్తిని సూచిస్తున్నాయి.[28]

వాడు ఏడు కిరీటములుగల ఘటసర్పము: "… మరియు వాని తలలమీద ఏడు కిరీటములుండెను." "Diadem" అనే గ్రీకు పదంనుండి కిరీటము అనేది వచ్చింది అంటే, "ఏలుబడి చేసే కిరీటములు" (దీనికి భిన్నంగా *stephanos,* విజయ మకుటము).[29] ఏడు కిరీటములు ఘట సర్పము యొక్క గొప్ప అధికారాన్ని సూచిస్తాయి.[30]

వాడు మహా పెద్ద ఘటసర్పము: "వాడు ఆకాశమందు పొంచియుండగా, తన తోక యొక్క ఊపుతో ఆకాశ నక్షత్రములలో మూడవ భాగమును ఈడ్చి భూమిమీదికి పడవేయగలడు."[31] ఈ వాస్తవంలో సింబాలిక్ ప్రాధాన్యతను కొందరు కనుగొన్నారు,[32] కాని వాడు బహు బలీయమైన శత్రువు అని సూచించడానికే గాని "వాని కందరాలను బిగువ చేస్తాడని"[33] సూచించడానికి కాకపోవచ్చు. కాని వాడు వాస్తవానికి భయంకరమైన శత్రువని తెలుపుటకు.

మరోసారి, వివరాలలో పాతుకొనిపోవలసిన అవసరం లేదు. 1నుండి 4 వచనాలవరకు నీవు చూచేటప్పుడు, తారతమ్యాల మీద దృష్టి నిలుపు: ఒకవైపున విదితంగా ఒక నిస్సహాయురాలైన స్త్రీ ఉంది. మరోవైపు అనేక తలలుగల ఎఱ్ఱని ఘటసర్పము ఆ స్త్రీమీద తన కన్నులను నిలిపి ఎప్పుడు ఆమె తన కుమారుని కంటుందో, అప్పుడు ఆమె మీద పడాలని అధిక వేదనతోనున్న స్త్రీమీద నిగా పెట్టియున్నాడు.[34] (పేజీ 172 చూడు.) నిస్సహాయతకు అణచివేయు బలమునకు మధ్య అత్యుత్తమమైన వ్యత్యాసం ఎక్కడైనా ఉండియుంటే, అది యిదే! ఈ దృశ్యాన్ని చూచే సరాసరి మనిషి ఏమంటాడంటే – ఆమె

బిడ్డ బ్రదికే అవకాశమే లేదు. ఫలితం ముందుగా తీర్మానించినట్టే కన్పించింది.

## భీతినిగొల్పు శత్రువు (12:7, 9, 10)

నేను యిక్కడ ఫలితాన్ని కొద్ది నిమిషాలు ఆపి ఆ "ఎఱ్ఱని మహా ఘటసర్పము" సమీపానికి దూసుకుపోడం గమనించు. యుద్ధము యొక్క నియమాల్లో మొదటిది శత్రువును ఎరగడం అని గుర్తుంచుకో. మనలను నాశనం చేయగోరేవానిని గూర్చి మనకు ఎక్కువగా ఉపదేశించే లేఖన భాగం 12వ అధ్యాయం. "లేఖనాల్లో ఏ యితర స్థలంకంటెను అపవాదికి ఎక్కువైన పేర్లు కన్పించేది ఈ అధ్యాయంలోనే."[35] సాతానును గూర్చియు వాని చర్యలను గూర్చియు వివరాలను 7, 9, మరియు 10 వచనాలలో చూడు.

### నీ శత్రువును తక్కువగా అంచనా వేయవద్దు

7, 9 వచనాలలో అపవాదికి "దూతలున్నట్టు," తన స్వాధీనంలో ఆత్మ సంబంధమైన వర్తమానికులున్నట్టు మనకు తెలుపబడుతుంది. (మత్తయి 25:41 చూడు.)

9, 10 వచనాలు వాని బిరుదులను తెలుపుతాయి. మొదట వాడు "ఆది సర్పము" అని పిలువబడ్డాడు (9 వ.). ఇది మనకు ఆదికాండము 3ను గుర్తుచేస్తుంది. హవ్వ సాధారణమైన పాముచేత కాదు, అపవాదిచేతనే అవిధేయతకు నడిపింపబడిందని అది మనకు తెలియజేస్తుంది.[36] పాపము లోకములోనికి తెచ్చిన బాధను, హృదయ వేదనను గూర్చి ఆలోచించు. దానికి బాధ్యుడు అపవాదియే.

ఆ ఘటసర్పము "అపవాది" అనియు పిలువబడ్డాడు.[37] "అపవాది" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం *diabolos* అంటే, "నేరము మోపువాడు" లేక "అవమానపరచువాడు" "రాత్రింబగళ్లు మన దేవునియెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన ..." అని 10వ వచనంలో వాడు గుర్తింపబడ్డాడు. దీనిమీద అతి శ్రేష్ఠమైన వ్యాఖ్యానం యోబు మొదటి రెండు అధ్యాయాలు కావచ్చు, యోబు దేవునికి లోబడడంలో స్వలాభమున్నట్టు సాతాను యోబుపై నేరం మోపుతున్నాడు. (జెకర్యా 3:1 చూడు.) "సాతాను క్రైస్తవ శీలంలో లోపాలను కనుగొన వెదకుతాడు, వాటిని దిద్దడానికి కాదు కాని విశ్వాసులని చెప్పుకునేవారిని అపకీర్తిపాలు చేయడానికి అవమానపరచడానికేనని" Merrill Tenney అన్నాడు.[38] మనందరికి మన కళంకములు, ముడుతలు ఉన్నందున (ఎఫెసీయులకు 5:27; రోమా 3:23లను చూడు), మనలో ప్రతి ఒక్కని మీద నేరం మోపడానికి మనలో లోపాలు కనుగొనడం అపవాదికి కష్టం కాదు.[39]

తదుపరి, ఆ ఘటసర్పము "సాతాను" అని సూచింపబడ్డాడు (9 వ.). "సాతాను" అనేది *satanas* అనే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది అంటే, "విరోధి" అని అర్థం.[40] సాతాను మన శత్రువు, మన వ్యతిరేకి, మన ఎదిరి.

ఘటసర్పం యొక్క పనికి సంబంధించి, వాడు "సర్వలోకమును మోసపుచ్చడం" (9 వ.). తన పని యొక్క వర్ణనను బట్టి మోసగాడు (యోహాను 8:44; 2 కొరింథీయులకు

4:4; 11:14). వాడు యూదాను మోసగించాడు (యోహాను 13:2, 27; లూకా 22:3), వాడు పేతురును మోసగించ యత్నించాడు (లూకా 22:31). వాడు అననీయ సప్పీరాలను మోసగించాడు (అపొస్తలుల కార్యములు 5:3), మరియు వాడు మనలనందరిని మోసగించ ప్రయత్నిస్తాడు. (మత్తయి 13:39; లూకా 8:12; ఎఫెసీయులకు 6:11; 2 కొరింథీయులకు 2:11లను చూడు.)

తాను కేవలం "మిథ్య" అన్నట్టు నాగరికులను ఒప్పించడంలో ఎక్కువమందిని బహు విజయవంతంగా మోసగించాడు, సాతాను ఉన్నాడనడం మూఢ నమ్మకం కలిగి ఉండడమేనన్నట్టు వారి ఊహలను త్రిప్పివేశాడు. ఈ మిథ్య సత్యమైయుండాలని మనం కోరుకున్నా, అది సత్యం కాదు. బైబిలు యింకను యిలా హెచ్చరిస్తుంది: "నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు" (1 పేతురు 5:8). మన శత్రువుని అలక్ష్యం చేయడానికి గాని తక్కువగా అంచనా వేయడం గాని తగదు!

**నీ శత్రువును అధికంగా కూడ అంచనా వేయవద్దు**

మరోవైపు, అపవాదిని అధికంగా కూడ అంచనా వేయకూడదు. Earl Palmer యిలా అన్నాడు,

> లోకపు చెడుగు యొక్క శక్తియైన అపవాదిని అధికంగా అంచనా వేయకుండడం చాలా ప్రాముఖ్యం. తాను కన్పించేదానికంటే చెడుగు ఎల్లప్పుడును తక్కువగానే తూగుతుంది. తాను నెరవేర్చలేని భీతులతోను, వాగ్దానములతోను అది ఎల్లప్పుడు మోసగించుతు తిరుగులాడుతూ ఉంటుంది. అపవాది శోధన యొక్క సారమే అది. మనకు సహాయం చేస్తాననేవాని భోగములతో కూడిన వాగ్దానాలను నమ్మినప్పటివలెనే మనకు హాని చేస్తుందని అపవాది శక్తిని అధికంగా అంచనా వేసినప్పుడును వాని శోధనలో మనం పడిపోతాం, ...[41]

అపవాదిని ఎదిరించడం నిష్ప్రయోజనమన్నట్టు కొందరు తలంచుతారు. "అపవాది ఆ పని నాచే చేయించాడు" అని తరచుగా వినిపిస్తుంది. ఇది కుంటిసాకు. అంటే వాని చర్యలను ప్రతిఘటించడం అసాధ్యం అనే తలంపును అది కలిగిస్తుంది. అపవాది శక్తిమంతుడైనా, వాడు సర్వశక్తుడు కాడు – వాడు ఖచ్చితంగా ప్రతిఘటింప వల్లపడని వాడేమీ కాడు. పారసీకుల ద్వైతవాదం, అంటే దుష్ట మంచి శక్తులు సమంగా తూగుతున్నాయన్నట్టు లేఖనాలు ఏమీ చెప్పడం లేదు. మనం సేవించే దేవునికి అపవాది అనంతంగా తక్కువవాడే.

వానికి ఏడు తలలుండవచ్చు, చురుకైనవాడైయుండవచ్చు; కాని, దేవుని సంకల్పాన్ని ఎదిరించడం నిష్ఫలమనే సంగతి వానికి అర్థం కాకపోవచ్చు (12:4, 5, 7–10). వాడు సర్వజ్ఞుడు కాడు.

వానికి పది కొమ్ములుండవచ్చు, నక్షత్రములలో మూడవ వంతున క్రింద పడవేయగలిగి యుండవచ్చు కూడ, కాని దేవుని వశములోనున్నట్టు నక్షత్రములన్నిటిని

వాడు క్రింద పడవేయలేడు (6:13). వాడు సర్వశక్తుడు కాడు.

వానికి ఏడు కిరీటములుండవచ్చు, కాని వాని అధికారం తాత్కాలికమైనది. కడకు, "అనేక కిరీటములు" కలిగియుండబోవునది యేసు (19:12) ఒక్కడే, "ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యుంటారు" (19:16)!

అపవాది సర్వశక్తుడైయున్నట్టు ఎక్కడను చిత్రింపబడలేదని మనం చేర్చవచ్చు (యోబు 2:2 చూడు). మనుష్యుల కార్యకలాపాలను జరిగించుకొనుటకు వాడు తన సహాయకుల మీద ఆధారపడవలసిందే (7, 9 వచనాలు).

నీ శత్రువును ఎరుగు: వాడు బహు దిట్టయని, భయంకరుడని, మెలకువగలవాడని – అదే సమయంలో, దేవుని సహాయంతో అతడు ఓడింపబడగలడని కూడ ఎరుగు. యాకోబు యిలా అన్నాడు, "దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును" (యాకోబు 4:7). దేవునికి నమ్మకముగా ఉండువారు అపవాదిని జయించగలరని తరువాత పాఠంలో మనం నొక్కి చెప్పబోతాం (ప్రకటన 12:11).

## కలతపరచబడిన శత్రువు (12:4-6)

మన శత్రువు ఎవరో మనకు పరిచయం చేయబడింది. అయితే వాడు మనలను ఎందుకు అంతగా ద్వేషిస్తాడో అని గాని, మన నాశనాన్ని ఎందుకు అంతగా ఉద్దేశిస్తాడో గాని మనం యింకను పరిచయం చేయబడలేదు. బహుగా కలతపరచబడిన శత్రువును తరువాత కొన్ని వచనాలు చిత్రింపనారంభించాయి.

**కలత నెం. 1 (4, 5 వచనాలు)**

4వ వచనం చివరలో, "కననైయున్న ఆ స్త్రీ కనగానే, ఆమె శిశువును మ్రింగివేయ వలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట నిలుచుండెను" (4బి వ.). సాతాను తన ఉద్దేశాలను నెరవేర్చకొనక పోవడంలో ఏ హేతువున్నట్టు కన్పించలేదు. ప్రసవ సమయంలో అటు స్త్రీ, యిటు క్రొత్తగా జన్మించిన శిశువు కూడ నిస్సహాయులై వాని కనికరంపై ఆధారపడి ఉంటారు. యాక్షన్ తిరిగి ఆరంభం కాగా, దేవుని జోక్యం విషయంలో ఆశ్చర్యపడు.

5వ వచనం తొలి భాగంలో, శిశువు జన్మను తెలుపుతూ ఆ శిశువును గుర్తించడం జరిగింది: "సమస్త జనములను ఇనుపదండముతో ఏలనైయున్న[42] యొక మగ శిశువును ఆమె కనగా" (5ఎ వ.). జనములను "యినుప దండముతో" ఏలుట అనేది కీర్తనలు 2నుండి వచ్చింది. అది తరచుగా క్రొత్త నిబంధనలో యేసుకు వర్తింపజేయబడిన మెస్సీయకు సంబంధించినది (అపొస్తలుల కార్యములు 13:33; హెబ్రీయులకు 1:5; 5:5). 2:26–28 చర్చలో, ఈ కీర్తనను ముందుగా చర్చించాం. తనకు విధేయులైనవారికి ప్రభువైన యేసు తనతో పాలనలో పాలు దయచేస్తానన్నారు. మరల, 19వ అధ్యాయంలో, యేసును గూర్చి యిలా వ్రాయబడింది, "జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలువెడలుచున్నది. ఆయన యినుపదండముతో వారిని ఏలును ..." (15 వ.).[43] 12:5లోని మగ శిశువు యేసు అనడానికి సందేహమేమీ లేనట్టుంది.

"కుమారుడు, యొక మగ శిశువు" అనే అసాధారణమైన రూపాన్ని గుర్తించు. అటు ఇంగ్లీషులో గాని, గ్రీకులో గాని "కుమారుడు" అంటే "మగ శిశువు" అని అర్థమే. "మగ" అనే చేర్చబడిన పదానికి – జన్మించినవాని మగతనాన్ని నొక్కి చెప్పే హెబ్రీ విధానమైయుంది. ఈ పదానికి సంబంధించి, Albertus Pieters యిలా రాశాడు, "మనం ఒక యాస ప్రయోగాన్ని అప్పు తెచ్చుకొని ... తర్జుమా చేసికొన్నట్టయితే, దాని అంతర్ భావంలోనికి దిగవలసియుండవచ్చు: 'కుమారుడు, అతడైన మనిషి!' (మగసిరిగలవాడు) అది తీవ్రమైనది, దాదాపుగా భయంకరమైన, క్రీస్తు యొక్క పురుషత్వాన్ని దృఢముగా చెప్పబడింది, ..."[44]

శతాబ్దాలకు ముందుగా, ప్రవక్తయైన యెషయా యిలా రాశాడు, "ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును" (యెషయా 9:6; 7:14 చూడు). యెషయా ప్రవచన నెరవేర్పు యొక్క డ్రమాటిక్ ఫ్లాష్‌బేక్‌ను ప్రకటన 12:5 మనకిస్తుంది. యేసు జన్మ, లోకవ్యాప్తతను గుప్తంచేసే అపారమైన జన్మను అది మనకు గుర్తు చేస్తుంది.[45]

యేసు జన్మించినతోడనే ఘటసర్పము ఆయనను మ్రింగివేయ సిద్ధంగా ఉన్న విషయాన్ని గూర్చి మనం ఆలోచిస్తుండగా, బేత్లెహేము ప్రాంతంలోని శిశువులను హేరోదు సంహరించడాన్ని మనకు గుర్తుచేస్తుంది (మత్తయి 2:16). ఆ దుష్ట చర్యకు వెనుక ఘటసర్పము/అపవాది ఉన్న సంగతిని సందేహించేవారెవరు? అయినా, మగ శిశువును చంపడానికి అపవాది చేసిన ప్రయత్నాలు కేవలం ఆ ఒక్క సంక్షిప్త ప్రయాసకే పరిమితి చేయకూడదు. తన భూ పరిచర్య అంతటిలో అపవాది యేసును లయపరచడానికి ప్రయాసపడుతునే ఉన్నాడు (మత్తయి 4:1; 16:23; లూకా 22:3, 31). అపవాది యొక్క ప్రయాసలు యేసు మరణమునందు ఉచ్ఛ స్థితికి చేరుకున్నాయి (లూకా 22:53).[46]

సాతాను విజయం సాధించాడా? వాని ప్రయాస యొక్క వ్యర్థతను మాటల పొదుపులో చిత్రించాడు: "ఆమె శిశువు దేవునియొద్దకును ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెను" (5బి వ.). "కొనిపోబడెను" అనే పదం "snatched" ఉన్నట్టుండి పైకి లాగుకొనిపోవు అని అర్థమిచ్చే గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది, తటాలున ఎదురు చూడని కార్యం. ఈ దృశ్యాన్ని Eugene Peterson యిలా వర్ణించాడు: "ఆ శిశువు కన్పించిన క్షణంలో ఘటసర్పము ముందుకు దూసుకుపోతుంది. దాని కోపాన్ని చూడలేక భయపడి మనం కన్నులు మూసికొంటాం. అప్పుడు, కడసారి సాధ్యపడే క్షణంలో, కాపుదల ఉంది. ఆ శిశువు పట్టుకొనబడి దేవుని సింహాసనమునొద్దకు ఎత్తబడ్డాడు."[47]

యేసు జననమునుండి వర్ణన త్వరిత గతిని ఆయన ఆరోహణమునొద్దకు చేరుకుంది.

> తన కలము యొక్క కొద్ది గీతలతో, దేవుని కుమారుడు శరీరంలో ప్రవేశించిన దానినుండి ఆరోహణంవరకు యోహాను కదిలాడు. అది అలా చేయడం అతనికి సరియే ఎందుకంటె ప్రకటనలో అతని ఉద్దేశం యేసు యొక్క భూనివాస జీవితము పరిచర్యను గూర్చి వ్రాయడం కాదు. అది అంతకు ముందే సువార్తలలో అతడు చేశాడు.[48]

Warren Wiersbe ఈ హాస్యపు ఆలోచనను చేర్చాడు: "ఈ వచనం మధ్యలో ఉన్న కోలన్ 33 సంవత్సరాల చరిత్రను రిప్రెసెంట్ చేస్తుంది!"[49]

**కలత నెం. 2 (6 వ.)**

అది అసాధ్యంగా కన్పించినా, ఆ శిశువు మహా ఘటసర్పము యొక్క బారినుండి తప్పించుకొన్నాడు! కలతచెందిన ఆ ఘటసర్పము తన దృష్టిని స్త్రీవైపు మళ్లించింది (12:13). ఆ ఘోర స్వరముగలిగి మహా పెద్దదైన దానియెదుట ఆమె ఎంత బలహీన మైనదిగా కన్పించిందో గుర్తుంచుకో. ఆమెను చంపడం వానికి ఎంత సులభమైన పనిగా ఉండేదో. అయినా ఘటసర్పము మరల ఓడిపోయింది: "ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను; అచ్చట వారు వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ఆమెను పోషింపవలెనని[50] దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచియుండెను" (6 వ.).

12:14కు[51] మనం వచ్చినప్పుడు "అరణ్యము" అనేదాన్ని చర్చించుదాం. ప్రస్తుతానికి, "అది దేవునిచే సిద్ధపరచబడిన స్థలమని గమనించు." దేవుడు తన కుమారుని ఎలా కాపాడియున్నాడో, అలాగే ఆయన తన సంఘాన్ని కాపాడతాడు. ప్రత్యేకమైన "స్థలంలో," "వెయ్యిన్ని రెండువందల అరవై దినములు" దేవుడు తన ప్రజలను లక్ష్యముంచి కాపాడియున్నాడు. ("వెయ్యిన్ని రెండువందల అరవై దినములు" "31/2 సంవత్సరము లుగా," మనం గుర్తించబోతాం. అవి శోధన, కష్టము, పరీక్షించుట అను సింబాలిక్ ఫిగర్‌తో కూడినదై – రేపటికి నిరీక్షణను గుప్తం చేస్తుంది.[52])

1నుండి 6 వచనాలను సాధారణమైన మాటల్లో పెట్టాలంటే, తాను ప్రయత్నించిన ప్రతిదానియందు ఘటసర్పము కలతచెందింది. తాను సంకల్పించినట్టు ఏమీ జరుగలేదు. అతని కలత అధికమయ్యేకొలది, వాని కోపం శిఖరానికి ఎక్కింది.

## మిక్కిలి ఉగ్రమైన శత్రువు (12:7-17)

"పరలోకపు యుద్ధంలో" ఘటసర్పము ఓడింపబడినట్టు తరువాత పాఠంలో మనం చూస్తాం (7 వ.). ఇది వాని కలతకును కోపమునకును ఎక్కువగా కలుపబడుతుంది. 12వ అధ్యాయం చివరలైను యిలా అంటుంది: "అందుచేత ఆ ఘటసర్పము ఆగ్రహము తెచ్చుకొని ..." (17ఎ వ.). అపవాది నిన్ను ఎందుకు ద్వేషిస్తున్నాడనేదానికి యిది వివరణలో ఒక భాగమైయుంది. ఎవడైనా ఒకని పొడవాలనే దృష్టితో చూచే రేగియున్న ఎద్దువలె యిది ఉంది.

## ముగింపు

చర్చలో మిగిలిన భాగం తరువాత పాఠానికి వదులుదాం. ఈ పాఠంలో మన ప్రాథమిక ఉద్దేశం మన శత్రువు యొక్క ఆకారం గోటిగీతల రూపంలో యివ్వడం. తమ బాధయంతటి కారణం రోము కాదు, అపవాదియని ఆది క్రైస్తవులు ఎరుగవలసియుంది.

మనం ఏలాటి శోధనలు, బాధలు ఎదుర్కోవలసి వచ్చినా, వాటి వెనుక కదులుతున్న శక్తి అపవాదియని మనం గ్రహించాలి.


మన శత్రువుని తేలికగా ట్రీట్ చేయకుందుము గాక. వాడు బహు దిట్ట. అదే సమయంలో, వాడు మనలను భయపెట్టనియ్యకుండ చూచుకోవాలి. దేవుడు మగ శిశువుకు సహాయం చేశాడు, స్త్రీకి సహాయం చేశాడు, ఆయన మనకు కూడా సహాయం చేస్తాడు – మనం ఆయనకు సన్నిహితంగా ఉండి ఆయనయందు నమ్మికయుంచినట్టయితే. గత కాలంలో నేను యాకోబు 4:7ను కోట్ చేశాను: "అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును." ఇలా ఎదిరించడానికి తాళపు చెవి ముందుగా బయలుపరచబడింది: "కాబట్టి దేవునికి లోబడియుండుడి." "అపవాదికి చోటియ్యకుడి" అని పౌలు తెలిపాడు (ఎఫెసీయులకు 4:27; KJV) మనం మన శక్తిమీద కాక ప్రభువు యొక్క శక్తిమీద ఆనుకున్నట్టయితే (ఎఫెసీయులకు 6:10), మనం ఆ ఆజ్ఞకు విధేయులం కావచ్చు.

ప్రస్తుతపు ప్రశ్న ఏమంటే, "ప్రభువుకు నీవు ఎంత సమీపంగా ఉన్నావు?" ఆయనను నీవు ఎన్నడూ అంగీకరించకయున్నట్టయితే, లేక నీవు ఆయన యొద్దనుండి తొలిగిపోయి ఉన్నట్టయితే ఆయన నిన్ను "దుష్టునినుండి" తప్పించేలా ఆయనకు లోబడుటకు యిదే సమయం (మత్తయి 6:13; NIV).[53]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

17వ అధ్యాయంలోని వేశ్య యొక్క తళుకులకు 12వ అధ్యాయంలోని స్త్రీ యొక్క సహజమైన సహజ సౌందర్యానికిని మధ్యగల తారతమ్యం చూడు. ఆ తారతమ్యాన్ని చూపించే చార్టును వేయవచ్చు ప్రారంభించడానికి యిక్కడ కొన్ని ఆలోచనలున్నాయి: (1) మొదటిది వెలుగులో ఉంటుంది; రెండవది చీకటిలో ఉంటుంది. (2) మొదటిది పరలోక సంబంధమైనది; రెండవది భూసంబంధమైనది. (3) మొదటిది నొప్పులచే బాధపడుతుంది; రెండవది త్రాగి మత్తుగానుంది. (4) మొదటిది హతసాక్షుల తల్లి; రెండవది వేశ్యలకు తల్లి. (5) మొదటిది మంచిని పెంచుతుంది; రెండవది దుష్టత్వాన్ని పెంచుతుంది. (6) మొదటిది దుష్టత్వంచే తరుమబడింది; రెండవది దుష్టత్వంతో పెనవేయబడియుంది. (7) మొదటిది నిస్సహాయిగా కన్పించింది; రెండవది శక్తివంతమైనదిగా కన్పించింది, అయితే నాశనం చేయబడింది.

నీకు చిత్రించడం చేతనైతే, నీవు ఉపదేశించేటప్పుడు, చాక్‌బోర్డుమీద బొమ్మలు వేయవచ్చు. 12వ అధ్యాయంలోని ప్రారంభ వచనాలకు ఆస్ట్రేలియాలో నా విద్యార్థి ఒకడు వేసిన చిత్రం.




ఈ పాఠానికి బహు సాధారణమైన పేరు – "స్త్రీ, ఘటసర్పము, శిశువు" ఈ పదాలు మార్పు చేయబడిన క్రమంలో అమర్చవచ్చు. అపవాదిని సూచించుతూ, 12వ అధ్యాయానికి సాధ్యమయ్యే నామం "సజీవమైన భూ గ్రహంమీద క్షేమంగా ఉండు" అనేది. "పబ్లిక్ శత్రువు నెం. 1" అనిగాని "క్రైస్తవ శత్రువు నెం. 1" అని కూడ నీవు ఉపయోగించవచ్చు.

"గమ్యం త్రాసులో ఉన్నదని" 12వ అధ్యాయాన్ని West పిలువగా, అది "పెద్ద పటాన్ని" యిస్తున్నట్టు Robert Mulholland అన్నాడు. మన దృష్టిని అధిగమించిన "ఆత్మసంబంధమైన పోరు" అని లేదా "దృశ్యాలకు వెనుక యుద్ధం" అని యితరులు సూచించారు. "ఆత్మసంబంధమైన డ్రామాను" ఈ అధ్యాయం చూపుతుందని Michael Wilcock అన్నాడు. ఆ విధానాన్ని వినియోగిస్తూ, అధ్యాయానికి ఈలాటి విభజన నీవు కలిగియుండవచ్చు: (1) పాత్రధారులు (1–3, 5 వచనాలు); (2) పన్నాగం (1–6 వచనాలు); (3) ఆట (7–16 వచనాలు); (4) పీఠిక (17 వ.).

"భయంకరమైన ముగ్గురు" అనే పేరుతో Wiersbe 12, 13 అధ్యాయాలను పిలిచాడు.

మెస్సీయ లోకంలోనికి అవతరించకుండ చేయడానికి యుగములలోను, తరముల లోను అపవాది ప్రయాసపడ్డాడని William Hendriksen గుర్తించాడు. అవే ఒక ప్రసంగమౌతాయి.[54]

## సూచనలు

[1]దేవునినుండి ప్రత్యేకమైన బయల్పాటును సూచించడానికి ప్రకటనలో ఈ పదం ముమ్మారు వినియోగింపబడింది (12:1, 3; 15:1), సాతాను సహాయకులచే ప్రాక్టీస్ చేయబడిన మోసయుక్తమైన సూచనలను సూచించడానికి నాలుగుసార్లు ఉపయోగించబడింది (13:13, 14; 16:14; 19:20). ఈ పదం అటు సువార్త రచనలోను యిటు ప్రకటనలోను విస్తారంగా వాడబడినందున అపొస్తలుడైన యోహానే అపొకలిప్స్‌కి రచయితయని మరోమారు సూచింపబడింది. [2]ఈ నిశ్చయమైన పదాలు W. B. West Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 85, and from C. G. Wilke and Wilibald Grimm, *"semeion," A Greek-English Lexicon of the New Testament*, trans. and rev. Joseph H. Thayer (Edinburgh, Scotland: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Regency Reference Library, n.d.), 573. [3]West, 87. "పరలోకము" అనేదాన్ని పలు తర్జుమాదారులు "ఆకాశం" అని 1వ వచనంలో చేశారు. వారిలో William Barclay, in *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 74. [4]ఈ వాక్యము Martin Kiddle, *The Revelation of St. John,* The Moffatt New Testament Commentary Series (New York: Harper & Brothers Publishers, 1940), 219, and G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 149నుండి సేకరించబడింది. [5]ఉదాహరణకు, లేఖనాలు దేవుని సూర్యునితో పోల్చాయి (కీర్తనలు 84:11); ప్రకటనలో ప్రభువైన యేసు ముఖము సూర్యునివలె ప్రకాశిస్తున్నట్టు ఉంది (1:16). ఈ విధంగా దేవునికిని యేసుకును ఆ స్త్రీకి ప్రత్యేకమైన బాంధవ్యముంది. నక్షత్రాలను పితరుల యుగానికిని, చంద్రుని యూదా మత యుగానికిని, సూర్యుని క్రైస్తవ యుగానికిని పోల్చినవారున్నారు. చాల తక్కువ వ్యాఖ్యానం ఎలాగో చాల ఎక్కువది కూడ అంతే అపాయకరమయ్యింది (Earl Palmer, *1, 2, 3 John & Revelation*, The Communicator's Commentary Series, vol. 12 [Dallas: Word Publishing, 1982], 199). అయితే, రెండు వివరాలు ప్రాముఖ్యంగా ఉన్నట్టు కన్పిస్తుంది: (1) ఆ స్త్రీ ధరించిన కిరీటం *stephanos* విజయ మకుటం. (2) "పండ్రెండు" అనేది సంపూర్ణత అనే భావాన్ని సూచిస్తుంది. (ఈ పాఠంలో 12 నక్షత్రాలను గూర్చి ప్రస్తావించబడ్డాయి చూడు.) [6]నీవు ఈ సమాచారాన్ని క్లాసులో ఉపయోగిస్తున్నట్టయితే, 1వ వచనంనుండి వారికి ఏ భావం కలుగుతుందో అడుగు. [7]ఈ వర్ణన కొంతవరకు Eugene H. Peterson, *Reversed Thunder* (San Francisco: HarperCollins Publishers, 1988), 119నుండి సేకరింపబడింది. [8]ఈ అధ్యాయం చివరి భాగంలో ఆ స్త్రీ సంఘము అని తరువాత అంటాం. సంఘము లోకపు దృష్టిలో ఆకర్షణీయమయ్యింది కాదు కాని దేవుని దృష్టిలో అందమైనది అనే అవకాశం పలు రచయితలు కామెంట్ చేశారు. [9]Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: Gospel Publishing House, 1941), 99. [10]హవ్వ అని, జ్ఞానం వ్యక్తీకరింపబడిందని, పరిశుద్ధాత్మయని, కడకు దేవుడని కూడ ఊహించడం జరిగింది.

[11]G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 198. ప్రకటనలోని సింబాలిజంను సూచించే మరియు బొమ్మలు అనేక కథోలిక్ యింద్లలో కన్పిస్తాయి. [12]Gilles Quispel, The Secret Book of Revelation (New York: McGraw-Hill Book Co., 1979), 77. [13]ప్రకటన, 2లో "తుఫాను నడుమ నిశ్చలత" అనే పాఠాన్ని చూడు. [14]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 153. [15]Edward P. Myers, *After These Things I Saw: A Study of Revelation* (Joplin, Mo.: College Press Publishing Co., 1997), 216. [16]Bruce M. Metzger, *Breaking the Code: Understanding the Book of Revelation* (Nashville: Abingdon Press, 1993), 74. [17]ఈ వాక్యంలో చివరి మాటలు Peterson, 120నుండి సేకరింపబడ్డాయి. [18]1/3 అనే విభాగం యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత నిమిత్తము "ఇక్కడ ఘట సర్పాలుంటాయి" అనే పాఠమును ప్రకటన 1వ పుస్తకంలో చూడు. "మేల్కొలుపు – దేవుని పిలుపు" అనే పాఠమును ఈ పుస్తకంలో ముందటి భాగంలో కూడ చూడు. [19]9వ వచనంలో వాడు సర్పము అని పిలువబడ్డాడు 4వ వచనంలో వాడు *నిలిచియున్నాడు.* [20]ఏడు తలలు, పది కొమ్ములు యింకా యితర లక్షణాలు మొదటి మృగము సందర్భంలో సాధారణంగా

గుర్తించడం జరుగుతుంది. ఘటసర్పానికి మొదటి మృగానికి అనేక లక్షణాలు కామన్‌గా ఉంటాయి. మృగానికి సంబంధించినవి ఘటసర్పానికి వర్తింపజేయవచ్చుననే తీర్మానం సూచింపబడలేదు. తలలు, కొమ్ములకు సంబంధించిన భావాన్ని మొదటి మృగాన్ని గూర్చి చదివేటప్పుడు చూస్తాం.

[21]ఈ మెటీరియల్ క్లాసులో ఉపయోగిస్తే, 3, 4 వచనాల్లోనుండి వారు ఎలాటి భావాన్ని పొందారో అడుగు. [22]"ఘటసర్పము" అనే పదం పాత నిబంధనలో రెండు ఉదాహరణల్లో కన్పిస్తుంది, యెషయా 27:1; 51:9. క్రొత్త నిబంధనలో "ఘటసర్పము" అనే పదం ప్రకటనలోనే కన్పిస్తుంది. [23]Rubel Shelly, *The Lamb and His Enemies: Understanding the Book of Revelation* (Nashville: 20th Century Christian Foundation, 1983), 71. [24]"ఏడు" అనే అంకె యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత నిమిత్తం, "ఇక్కడ ఘటసర్పాలుంటాయి" అనే పాఠమును "ప్రకటన 1వ" పుస్తకంలో చూడు. ఇదంతా సింబాలిజం అని గుర్తుంచుకో. 16:13లో ఘటసర్పానికి ఏడు తలలున్నది వాస్తవమైనా, ఒకే నోరున్నట్టు సూచింపబడింది! [25]తలలు మానసిక శక్తికంటె అవి అధికారాన్ని సూచిస్తున్నట్టు కొందరు తలంచుతారు. [26]హైడ్రా అని గ్రీకు పురాణంలో ఉన్న అనేక తలలు భీకర జంతువును చంపడం మహా కష్టమట. ఒక తల నరికి వేయబడగానే మరొక తల దాడి చేస్తుంది. [27]"పది" యొక్క సింబాలిక్ ప్రాముఖ్యత కొరకు, ప్రకటన 1లో' కన్పించే "ఇక్కడ ఘటసర్పాలుంటాయి" అనే పాఠాన్ని చూడు. ప్రశ్న: పది కొమ్ములను ఏడు తలలమీద ఎలా అమర్చుతావు? జవాబు: నీకు ఎలా కావాలనుకుంటే అలా – ఎందుకంటె అది ప్రాముఖ్యం కాదు. ఇదంతా కేవలం సింబాలిజం మాత్రమే. [28]"ప్రకటన, 2వ" పుస్తకంలో "యోగ్యమైన గొఱ్ఱెపిల్ల" అనే గొఱ్ఱెపిల్ల యొక్క ఏడు కొమ్ములపై కామెంట్స్ చూడు. గొఱ్ఱెపిల్ల యొక్క బలానికిని, ఘటసర్పము యొక్క బలానికిని వ్యత్యాసముంది. గొఱ్ఱెపిల్ల శక్తి తన స్వభావమునకు స్వతఃసిద్ధమును, శాశ్వతమునైయుంది; ఘటసర్పము యొక్క శక్తి దేవుడు వానికి అనుమతించునదియు, తాత్కాలికమైనదియునై ఉంది. [29]KJV యిక్కడ కేవలం "కిరీటములు" అని అన్నది. క్రొత్త నిబంధనలో "diadem" అనే పదం కేవలం ముమ్మారే కన్పిస్తుంది, అవన్నీ ప్రకటనలోనే: 12:3; 13:1; 19:12. [30]మత్తయి 12:24; యోహాను 12:31; 14:30; 16:11; ఎఫెసీయులకు 2:2ల్లో అపవాదిని వర్ణించడానికి వినియోగించిన పదాలను చూడు.

[31]Metzger, 73. [32]పలుకుబడిగల వ్యక్తులమీద సాతాను శక్తికి రెఫరెన్సుగా కొందరు ఈ కార్యాన్ని చూస్తారు. దేవునికి విరోధంగా వాడు తిరుగుబాటు చేశాడని అప్పుడు వాడు యితర దూతలను నడిపించడాన్ని సూచిస్తుందని కొందరు తలంచుతారు. [33]Morris, 154. [34]శిశువును కనకముందే ఘటసర్పము ఆ స్త్రీనే ఎందుకు మ్రింగివేయకూడదని కొందరు ఆశ్చర్యపోయారు. 12వ అధ్యాయపు సింబాలిజానికి అది వెలుపల ఉంది. అయితే అసలైన వాస్తవమేమంటే, మెస్సీయను రాకుండ చేయడానికే అనేకసార్లు ఆ స్త్రీని (ఇశ్రాయేలు దేశాన్ని) అపవాది అడ్డగించాడు. (1 సమూయేలు 19:1; 2 రాజులు 11:1, 2; ఎస్తేరు 3:13లను చూడు.) ఆ పన్నాగం పని చేయలేదు గనుకనే, సాతాను "ప్లాను బి" మెస్సీయనే చంపడం. [35]Frank Pack, *Revelation,* Part 2, The Living Word Series (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 4. [36]ఆదికాండం 3లోని సర్పము సాతానుచే ఉపయోగింపబడిన సర్పమైనా అయ్యుండాలి, లేదా సాతానే సర్ప రూపంలోనికి మారిపోయి ఉండాలి. [37]అనేక తర్జుమాలలో "అపవాది" అనే సామాన్య నామవాచకంగాను "సాతాను" అనే పేరుగాను ఉపయోగించబడ్డాయి. వాటి మధ్య వ్యత్యాసం ప్రాముఖ్యం కాదు. [38]Merrill C. Tenney, *Proclaiming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 27, 63. [39]తరువాత పాఠంలో, సిలువ తరువాత మన "సహోదరులమీద నేరం" మోపే అపవాది క్రియ ఎలా పరిమితి చేయబడిందో చూడబోతాం. [40]ఆదిలో, శత్రువునెవని సూచించడానికైనా సాధారణంగా ఆ పదం వాడబడింది. దాని అసలైన భావంలో సంఖ్యాకాండము 22:22; 1 సమూయేలు 29:4; 1 రాజులు 5:4; 11:14, 23ల్లో ఉపయోగింపబడింది. కాలక్రమంలో, అది పరిమితియైన భావంతో ఉపయోగింపబడి, మానవ జాతియంతటికి పరమ శత్రువుగాను వ్యక్తి పేరుగాను ఉపయోగింపబడింది.

[41]Palmer, 188. [42]"ఏలుబడి" అని అర్థమిచ్చు గ్రీకు పదం "కాపరి" అని తర్జుమా చేయబడింది. కీర్తనలు 23 దీనిపై సరియైన కామెంటరీ అయ్యుండవచ్చు: తమ కాపుదల క్రిందనున్నవాటి పట్ల కాపరులు దయగలిగి ఉంటారు. అదే సమయంలో, తమ మందకు హాని చేసేవారిపట్ల కఠినంగా ఉంటారు. ఇనుప దండము యొక్క ఉద్దేశం, మంద యొక్క శత్రువులను శిక్షించుటలా కన్పిస్తుంది. [43]కీర్తనలు 2కు 11:18 మీద మనకు ముందు రెఫరెన్సు ఉంది. "కడ బూర" అనే పాఠంలో ఈ వచనం మీద నోట్సు చూడు. ప్రత్యేకించి కీర్తనలు 2 మీద నోట్సు రివ్యూ చేయి. ఈ కీర్తన మీద పూర్వ గాథ అది యిస్తుంది. [44]Albertus Pieters, *Studies in the Revelation of St. John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 159. [45]ప్రకటన 12లోని "జన్మ" యేసు యొక్క భౌతిక జన్మ

కాదని, ఆయన పట్టాభిషేకమని అనేకులు ఒప్పింపబడ్డారు. ఈ వ్యాఖ్యానము కీర్తన 2, రోమా 1:4 మీదను, దానికి సంబంధించిన భాష మీదను ఆధారపడియుంది. ఈ వ్యాఖ్యానం లేఖనానికి ఏ హాని చేయదు, అది సరియే కావచ్చు. కాని యేసు భౌతిక జన్మ ఎక్కువ సహజమైన వ్యాఖ్యానమైయుంటుంది. [46]సిలువ యొద్ద ఆత్మ సంబంధమైన యుద్ధాన్ని గూర్చి తరువాత పాఠంలో చర్చించుదాం. [47]Peterson, 120. [48]Shelly, 72. [49]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 602. KJVలో సెమికోలన్ కాకుండ కోలన్ ఉంది. [50]గ్రీకు భాష అక్షరార్థంగా, "in order that there *they* might nourish her" అని ఉంది. "వారు" ఎవరో మనకు చెప్పబడలేదు గాని, "వారు" అనేది ఆ స్త్రీని పోషించుడని దేవునిచే ఆజ్ఞాపింపబడినవారైయుండాలి.

[51]ఈ పుస్తకంలో తరువాత కన్పించే "యుద్ధమొకటి కొనసాగుతుంది" అనే పాఠం చూడు. [52]"యుద్ధమొకటి కొనసాగుతుంది" అనే పాఠంలో కన్పించే "3½ సంవత్సరాల" మీద చర్చను చూడు. ఈ పుస్తకంలో తరువాత అది కన్పిస్తుంది, "దేవుని సాక్షులు" అనే దానిలో కూడ యిది కన్పిస్తుంది. [53]ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించితే – క్రైస్తవులు కానివారినీ, త్రోవ తప్పిన క్రైస్తవులను–ప్రభువునొద్దకు ఎలా రావాలో నీవు చెప్పగోరవచ్చు. [54]William Hendriksen, *More Than Conquerors,* 7th ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 165-70.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 12నుండి 14 అధ్యాయములవరకు పరిచయం చేయబడిన శత్రువులను పేర్కొనుము. వీరిలో ఎవడు 12వ అధ్యాయంలో పరిచయం చేయబడ్డాడు?
2. 12:1, 2ను నీవు చదువునప్పుడు మొత్తంమీద నీ భావమేమైయుంది?
3. స్త్రీకి వీలైన కొన్ని గుర్తింపులేవి? నీకు వాటిలో ప్రియమైనదేది?
4. 12:3, 4 చదువునప్పుడు ఘటసర్పము మీద నీకున్న భావమేమి?
5. ఘటసర్పము ఎవని ప్రతినిధి?
6. ఈ శత్రువు యొక్క భయంకరమైన శక్తికి వానికి సంబంధించిన ప్రతి వివరణ ఎలా చేర్చబడింది?
7. 9వ వచనంలో ఘటసర్పానికి ఉపయోగింపబడిన పేర్లు వర్ణనలు పేర్కొనుము – వాటిలో ప్రతిదాని భావమిమ్ము. అపవాది శీలమును గూర్చియు పనిని గూర్చియు వీటిలో ప్రతిఒక్కటి ఏమి తెలుపుతుంది?
8. అపవాదిని తక్కువగా అంచనావేస్తే వచ్చే అపాయమేమి? అపవాదిని అధికంగా అంచనావేస్తే కలిగే అపాయమేమి?
9. 5వ వచనంలోని మగ శిశువు ఎవరు?
10. ఆ శిశువును ఘటసర్పము ఎందుకు మ్రింగలేకపోయింది?
11. "ఆమె శిశువు దేవుని యొద్దకును ఆయన సింహాసనమునొద్దకును కొనిపోబడెను" అనే ప్రతిపాదనలో ఏ బైబిలు సంఘటన సూచింపబడింది?



స్త్రీ మరియు ఘటసర్పం (12:1-4)